# పవిత్రత (5:1-7)

అమెరికాలో లైంగిక సంబంధాలను గూర్చి యిటీవల రిపోర్టులో – మంచి, చెడ్డ వార్తలున్నాయి. కాగుతూ పొగలెల్లే లైంగిక బాంధవ్యాల కుండగా అమెరికా నాగరికత చిత్రింపబడడం మంచిది కాదని పత్రికలు ప్రకటించడం మంచి వార్తయే. అమెరికాలోని వయస్సు వచ్చినవారిలో ఎక్కువ మంది (అత్యధికులు) "ఆశ్చర్యం గొలిపేలా మార్పునంగీక రించినవారు" (కన్సర్వేటివ్). స్టేట్ యూనివర్సిటీలోని సోషియాలజీ ప్రొఫెసరైన జాన్ హెచ్. గేగ్నాన్ యిలా రిపోర్టు యిచ్చాడు: 85 శాతం వివాహితులైన స్త్రీలును 75 శాతం కంటె ఎక్కువైన వివాహిత పురుషులును తమ జంటలకు నమ్మకంగా ఉన్నట్టు తెలిపారు.[1] అది మంచి వార్తయే.

చెడ్డవార్త ఏమంటే, (నలుగురిలో) 4లో ఒక భర్త, 6లో ఒక భార్య తమ జంటతో నమ్మకంగా ఉండలేదట. అమెరికాలో సంగం మంది పురుషులకు ఆరుకంటె ఎక్కువ మందికి తమ జీవితకాలంలో భాగస్వాములున్నట్టును, అందులో ప్రస్తుతమున్న భార్య, గతంలోని భార్యలు, బాలిక – స్నేహితురాళ్లతో చేర్చి ఉన్నారు. ఆడవాళ్లలో సగంమంది ఇద్దరు వేరైన వ్యక్తులకంటె ఎక్కువవారితో సంబంధాలున్నట్టు చెప్పారు. అమెరికాలో 26 శాతం మాత్రమే వయస్సు వచ్చినవారు ఒకే జీవిత భాగినితో ఉన్నట్టు రిపోర్టు చేయబడింది.[2]

లైంగిక పవిత్రతను గూర్చి దేవుని వాక్యం ఏమి చెప్తుతుందో గమనించు:

> కావున మీరు ప్రియులైన పిల్లలవలె దేవునిపోలి నడుచుకొనుడి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళ వాసనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణము గాను బలిగాను అప్పగించుకొనెను; ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి. మీలో జారత్వమేగాని, యే విధమైన అపవిత్రతయే గాని, లోభత్వమే గాని, వీటి పేరైనను ఎత్తకూడదు, ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతావచనమే మీరుచ్చరించ వలెను. గాని మీరు బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్చరింప కూడదు; ఇవి మీకు తగవు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను, క్రీస్తుయొక్కయు దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును. వ్యర్థమైన మాటలవలన ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి; ఇట్టి క్రియలవలన దేవుని ఉగ్రత అవిధేయులైనవారిమీదికి వచ్చును గనుక మీరు అట్టివారితో పాలివారై యుండకుడి (5:1-7).

ఉత్తర ఐరోపాలో జీవించే తెల్లని అడవి పిల్లిని గూర్చి నేను చదివాను. వేసవి కాలంలో ఈ అడవి పిల్లికి గోదుమ రంగు బొచ్చు ఉంటుంది. శీతాకాలంలో అది హిమమంత తెల్లగా మారిపోతుంది. ఆ పిల్లి తన తెల్ల బొచ్చు విషయంలో, బహు గర్వంగా ఉంటుంది. అది శుద్ధిగా ఉంచుకొనడానికి ఎంత పనియైనా చేస్తుంది. వాస్తవానికి,

వేటగాళ్లు అడవి పిల్లి యొక్క వాస స్థలాన్ని కనుగొన్నప్పుడు, ఏమి చేయాలో వారికి బాగా తెలుసు. దాని నివాస ముఖ ద్వారం చుట్టు నల్లటి మెత్తని తారు పూసి, అప్పుడు దాని గుహలో అది ప్రవేశించేలా వారు వేట కుక్కలతో దాన్ని తరుముతారు. ఆ అడవి పిల్లి ఆ తారును చూచినప్పుడు, దాని తెల్లని జూలు మురికి కాకుండునట్టు అది లోనికి ప్రవేశింప నిరాకరిస్తుంది. ఆ జంతువు కుక్కలను వేటగాండ్రను ఎదుర్కొని చిక్కుబడుతుంది. తన ప్రాణం కంటె తన తెల్లని బొచ్చు పవిత్రంగా ఉండాలనే దానికే అది ఎక్కువ విలువనిస్తుంది. క్రీస్తు నామం ధరించినవారి విషయంలో అదే సత్యమైయుండాలి.

మన లైంగిక పవిత్రత దేవునికి ఎందుకు ప్రాముఖ్యమైయుంటుంది? ఈ క్రింది జవాబును గూర్చి ఆలోచించు.

> పవిత్రత, దాని అసలైన అంశంలో, మన జీవితాలయందు దేవుని శీలమును ప్రసన్నతయునై ఉంది. లైంగిక పవిత్రతయందు మనం జీవించునంతవరకు, దేవుడు మనలో క్రియ జరిగించుతూ, మన కోర్కెలను, చర్యలను, ఏరుకునేవాటిని – హార్మోనులకంటెను ఎక్కువగా, రూపుదిద్దుతున్నట్టు లోకమంతటికి తెలియబడుతుంది.
>
> … లైంగికంగా పవిత్రంగా ఉండుడని ఆయన మనకు పిలుపునిచ్చుటలో, తన ప్రజలకు తన విశ్వాస్యత యొక్క ఆదర్శాన్ని ఉంచుడని దేవుడు మనలను అడుగుతున్నాడు (ఎఫెసీ. 5:29–32 చూడు). మన క్షేమంకొరకు దేవుడు ఏర్పరచిన హద్దులను మనం దాటునప్పుడు, ఏదో ఒక అల్పకాల పాప భోగం ఉండగా, దాని నిమిత్తము దేవునిపై మనకున్న నమ్మికను అలక్ష్యం చేసి, మనకు శ్రేష్ఠమైనది ఆయన ఎరుగుననే దాన్ని మనం నమ్మమనే మార్గాన్ని కోరుకున్నవారమైయుంటాం.[3]

5:1–7లో, పవిత్రతకొరకైన దేవుని ఏర్పాటును అనుసరించవలసిందిగా పౌలు క్రైస్తవులకు పిలుపునిచ్చాడు. ఆ ఏర్పాటును అనుసరింపకపోతే వచ్చే ఫలితాలను అతడు వర్ణించాడు.[4]

## విన్నపం

"దేవుని పోలి నడుచుకొనుడని" పౌలు క్రైస్తవులకు విన్నవించుకున్నాడు (5:1). దేవుని పోలి ఉండండి. దేవునివలె కార్యం జరిగించండి. ఏక పాత్రాభినయం చేసేవారు, గొప్పవారి ఉపన్యాసాలను (మిమిక్రి చేసేవారు) అనుకరించేవారంటే నాకు యిష్టం. వారిలాగే వీరు కూడా మాట్లాడుతారు. వారు ఎవరిని అనుకరిస్తున్నారో వారిని వీరు మన కన్నుల ఎదుట దాదాపుగా ప్రదర్శిస్తారు.

"క్రైస్తవులారా, దేవుని అనుకరించడంలో మీరు తీవ్రతగలవారైయుండాలి" అని పౌలు చెప్పుతున్నాడు. ఎందుకు, పౌలా?

"ఎందుకంటే మీరు దేవునికి ప్రియులైన పిల్లలు." "మీరు ఆయనకు చెందినవారు. మీరు ఆ కుటుంబపు పేరును ధరించుకున్నారు, గనుక మీరు జీవించే విధానంవలన దాని గౌరవాన్ని నిలబెట్టండి, దేవుని అనుకరించండి" అని పౌలు అన్నట్టున్నాడు. దేవుని ఘనపరచి అనుకరించడం కొరకు మనం వెంటాడవలసిన ఒక నమూనాను పౌలు మాటలు మనకు యిస్తున్నాయి.

## నమూనా

పవిత్ర ప్రేమకొరకైన ఉదాహరణను పౌలు మనకు 5:2లో యిస్తున్నాడు: "క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళవాసనగా ఉండుటకు మనకొరకు తన్ను తాను అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను." ఆలాగుననే మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి. దేవుని పోలి నడుచుకొనడానికి మనకు యివ్వబడిన మాదిరి దేవుని కుమారుని యొక్క త్యాగపూరితమైన ప్రేమయే. ప్రభువైన యేసునందు స్వార్థమనేది మచ్చుకైనా కన్పించదు. ఆయన ఎన్నడు తన కోర్కెలకు లోబడినవాడు కాడు. తన ఆనందంకొరకు ఆయన ప్రజలను ఎన్నడు వాడుకోలేదు. ప్రభువు ప్రజలను ప్రేమించాడు. తన సొంత అభిలాషకంటె ప్రభువువారికి ప్రజలే ఎక్కువ ప్రాముఖ్యంగా ఉండేవారు. ఆయన కోర్కె ప్రజలకు సేవచేయడం, తాను వారి ద్వారా ఏమి పొందుతాడో దాన్ని పొంది, వారిని వెలుపలికి త్రోసివేసేవాడు కాడు.

లైంగిక అవినీతి దానికి పూర్ణంగా వ్యతిరేకమైనదాన్ని తెలుపుతుంది. మరో వ్యక్తిని కేవలం ఆట వస్తువుగా వినియోగించుకొనడం అనేది బహు స్వార్థమైనది. మనుష్యులను ప్రేమించడానికి బదులు కామం వారిని వాడుకుంటుంది.

## చెడు మార్గమునకు త్రిప్పు

లైంగిక అవినీతి – భార్య భర్తలకొరకు దేవుడు చిత్రించిన ప్రేమను తప్పు మార్గానికి త్రిప్పడమే ఔతుంది. 3వ వచనంలో తన్ను తాను త్యాగం చేసికొన్న పరిపూర్ణమైన మాదిరినుండి, ఆత్మ లోలత (స్వయం సంతృప్తి) అనే చివరి ఉదాహరణకు పౌలు చర్చను మార్చాడు. అతడు మూడు అసహ్యమైన పదాలను ఉపయోగించాడు. లైంగిక "అవినీతి" (గ్రీకు.: *porneia*) లైంగిక పాపాన్ని సూచిస్తుంది. అందులో – జారత్వం, వ్యభిచారం, పురుష సంయోగం, వివాహానికి వెలుపట లైంగిక సంబంధం అనేవాటిని సూచిస్తుంది. "అపవిత్రత" (గ్రీకు.: *akatharsia*) అపవిత్రతను సూచిస్తుంది. సమాధిలో మురిగిపోయిన దేహాన్ని మత్తయి 23:27లో ఈ పదం వర్ణిస్తుంది. "లోభత్వము" (గ్రీకు.: *pleonexia*) స్వయం చిత్తం, తన్ను సంతోష పెట్టుకొను, యితరులను దుర్వినియోగం చేయు అనే భావాన్ని తెలియజేస్తుంది.

లైంగిక సమస్యపై తన ఆలోచనలను పౌలు మన కార్యాలకే పరిమితం చేయలేదు. మన మాటలను కూడా అందులో చేర్చాడు: "కృతజ్ఞతావచనమే మీరుచ్చరింపవలెను గాని మీరు బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్చరింపకూడదు; ఇవి మీకు తగవు" (5:4). లైంగిక సంబంధాన్ని తేలిక చేయడం దేవుడు కోరడంలేదు. లైంగిక సంబంధమనేది దేవుడు భార్యభర్తలకు యిచ్చిన బహుమానమైయుంది. "వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను; వేశ్యాసంగులకును, వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును" (హెబ్రీ. 13:4). దేవుడు మనకు దయ చేసినదానిని గూర్చి మనమెన్నడు సరసోక్తులాడకూడదు. లైంగిక సంబంధాన్ని T. V.లు, సినిమాలు తమాషాగా చేస్తాయి. దేవుడు తీవ్రంగా తీసికొనేదాన్ని అవి

హేళన చేస్తాయి.

## దండన (అపరాధము)

మనం యిలా చదువుతాం: "వ్యభిచారియైనను, … క్రీస్తుయొక్కయు దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును. వ్యర్థమైన మాటలవలన ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి; ఇట్టి క్రియలవలన దేవుని ఉగ్రత అవిధేయులైనవారి మీదికి వచ్చును గనుక మీరు అట్టివారితో పాలివారై యుండకుడి" (5:5, 6). ఈలాటి అపవిత్రత విషయమై దేవుని స్వభావం ఎట్టిదైయుంటుంది? లైంగిక పాపము ఆయన ఉగ్రత యొక్క శక్తినంతటిని ప్రేరేపిస్తుంది. దేవుడు ఏమైయున్నాడో దానికంతటికి వ్యతిరేకంగా అది వెళ్లుతుంది.

## ఏర్పాటు

"ది రైట్ స్టఫ్" అనే కథలో, పరీక్షించే వైమానికులు తమ విమానాలను ఎంతవరకు గగనంలో నెట్టుకొనిపోగలరో, వారి పరిమితులు ఏమైయుంటాయో పరీక్షిస్తున్నారు. దాటలేము అని యితరులు అనుకున్న హద్దులను దాటడానికి ధైర్యమున్న వారు – దాన్ని గూర్చి చెప్పడానికి బ్రదికియున్నారు "రైట్ స్టఫ్" ఉన్నవారుగా ఎంచబడ్డారు.

లైంగిక సంబంధం వచ్చేసరికి – నాశనాన్ని ఎదుర్కోకుండ పాపానికి ఎంత చేరువకు లేక సమీపానికి రాగలమనేది "రైట్ స్టఫ్" (సరియైన సంగతి) కాదు. ఒక వ్యక్తి ఎంత దూరం వెళ్లి కూడా యింకను కన్యగానే ఉండగలదు అనేది దేవుని మనస్సులో ఉన్నది కాదు. వివాహమైన వ్యక్తికి "నిష్కళంకమైన ప్రేమ ఆట" ఉండదు. క్రైస్తవుడుగా, దానిచేత బాధింపబడకుండ అపవిత్రతను ఎంతవరకు నీవు చూడగలవు, చదువగలవనేది సమస్య కాదు. ఏది ముఖ్యమంటే – దేవుని ఆనందింపజేసేదే.

ఈ సూత్రాన్ని మనం తీక్షణంగా తీసుకోవాలి: **అపవిత్రతతో ప్రేమ కలాపాలు జరుపకు.**

రెండవ సూత్రం యిది: **వివాహాన్ని ఘనంగా ఎంచు.** నీకు వివాహం కాకపోతే, ఆ దినంవరకు పవిత్రంగా ఉండు. నీకు వివాహమైయుంటే – నీ భర్తకు లేక భార్యకు నమ్మకంగా ఉండు. అంటే, కేవలం "సాంకేతికంగా నమ్మకంగా" ఉండడం కాదు. నీ సమ భాగిని ప్రేమించు. ఆ వ్యక్తిని మనస్సునందు నిలుపుకో. అతడు లేక ఆమె నీకు ఎంత ప్రశస్తమైన వ్యక్తియో వ్యక్తపరచుతూ జీవించు. అందులో నీవు ఎంత ప్రయాసను ఉంచుతావో, అంత బలీయంగా మీ వివాహం ఉంటుంది. అది బలీయంగా ఉంటే, నీవు చేసిన నిబంధనను మీరడం అంత కష్టమైయుంటుంది.

## ముగింపు

రెండు సంగతులు నాకు పట్టింపుగా ఉన్నాయి. మొదటిది, పవిత్రతపై పౌలు మాటలు చదివిన ఎవరైనా, తమకు అవి సంబంధం లేనట్టు ఎలా యోచింపగలరు? ఈ పాపంవలన

పతనం చేయబడిన క్రైస్తవులను మనం మరచిపోతున్నామా? "నేను అలాటి పని ఎప్పుడే చేయను. నేను నా వివాహాన్ని యిరుకులో పెట్టుకోను. నా వివాహానికి వెలుపట ఎవరితోను నాకట్టి సంబంధం లేదు" అని మనలో ఎక్కువమంది తలంచిన సమయం లేకుండాపోలేదు. సామెతలు 16:18లో మనం యిలా చదువుతాం: "నాశనమునకు ముందు గర్వము నడచును. పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును." మన భద్రతను వదులుకో కూడదు – మనం జీవించే ప్రపంచంలో దాన్ని విడవకూడదు.

నాకు ఈ పట్టింపు కూడా ఉంది; కొందరు యింతకు ముందే పడిపోయి, దేవుని సహాయం కోరడం బహు ఆలస్యమైయున్నట్టు తలంచవచ్చు. అది అలా కాదు. పరిపూర్ణమైన జీవితాలు జీవించినవారితోనే ప్రభువు సంఘం నిర్మింపబడియుండలేదు. క్షమింపబడినవారితోనే అది నిర్మింపబడియుంది:

> అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను పురుషసంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. **మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి** (1 కొరింథీ. 6:9–11; ఒత్తి పలకడం నాది).

సహాయం పొందడానికి లైంగిక అవినీతిగల ప్రజలకు క్రీస్తు ప్రభువు సంఘం బహు శ్రేష్ఠమైన స్థలమైయుంటుంది. లైంగికంగా నీవు పాపం చేసియున్నట్టయితే, గతంలో మోసగాళ్లు, అబద్ధికులు, యింకా యితర పాపాలు చేసినవారు క్షమించబడి పరిశుద్ధులుగా తీర్చబడినవారున్నారు. నీవు వారితో కూడుకొనవచ్చు. మన పాపములను మన వెనుకకు నెట్టివేయ శక్తిగల ప్రభువును ఆశ్రయించడానికి నీవు ఆహ్వానింపబడుతున్నావ్.

నీవు గతాన్ని లేనట్టుగా చేసికోలేవు గాని నీవు క్షమింపబడవచ్చు. నీవు తిరిగి కన్యవు కాలేవు గాని, నీ వివాహపు దినంవరకు యిక పవిత్రంగా జీవించుతూ, దేవుని ఘనపరచవచ్చు. లేక; నీవు నీ భర్తకు/భార్యకు అపనమ్మకంగా ఉండిన సంగతిని తుడిచివేయలేవు గాని, నీవు క్షమించబడి దేవుని ఘనపరచుతూ మిగిలిన జీవిత కాలమంతా నీ జంటకు త్యాగపూరితమైన ప్రేమను యిప్పటినుండి చూపవచ్చు. గతంలో నీవు మాట్లాడిన అసహ్యమైన మాటలను మార్చలేవుగాని, భవిష్యత్తులో నీవు మాటలాడే వాటన్నిటిలో దేవుని ఘనపరచునట్లు నీవు క్షమింపబడగలవు.

దేవుడు క్షమిస్తాడు. ఆయన నీకు బలాన్ని యిస్తాడు. నీవు పవిత్రంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు.

---

సూచనలు

[1]"Sex Study Reveals America to be Hotbed of Monogamy," *Fort Worth Star Telegram* (7 October 1994): 1a. [2]Ibid. [3]Jerry Kirk, "God's Call to Sexual Purity" in *Seven Promises of a Promise Keeper,* ed. Al

Janssen (Colorado Springs, Colo.: Focus on the Family Publishing, 1994), 92-93. [4]ఈ క్రింది భాగం జాన్‌మెకార్థర్ జూనియర్., ఎఫెసీయులకు నుండి సేకరించబడింది. The MacArthur New Testament Commentary (Chicago, Ill.: Moody Press, 1986), 193-203.